RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 54 | పేజీలు : 4 | బుధవారం 26 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## నేపాల్‌లో జల విలయం..

- ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ
- నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు
- 105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు
- సహాయక చర్యలు ముమ్మరం

# జనవరి 1 నుంచి 'సంజీవని'



- కుప్పం, చిత్తూరులో ఈ ప్రాజెక్టు ద్వారా మంచి ఫలితాలు వస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు రూపొందించిన 90 రోజుల కార్యాచరణ
- ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలు, డిజిటల్ హెల్త్ రికార్డులు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి
- డిజిటల్ హెల్త్ రికార్డులతో ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలైతే వైద్యసేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చు
- ప్రజల ఆరోగ్య డేటా గోప్యత, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపేలా వ్యవస్థను రూపొందించాలి



**అమరావతి:**

రాష్ట్రవ్యాప్తంగా జనవరి 1 నుంచి 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కుప్పం, చిత్తూరులో ఈ ప్రాజెక్టు ద్వారా మంచి ఫలితాలు వస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు రూపొందించిన 90 రోజుల కార్యాచరణను అధికారులకు సీఎంకు వివరించారు. ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలు, డిజిటల్ హెల్త్ రికార్డులు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు.

### కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే..

## రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది



- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందన్న హరీశ్
- పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ
- లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని మండిపాటు

**హైదరాబాద్**

నాడు కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమ కేంద్రంగా సాగితే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన భూముల వ్యాపారం కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఈరోజు ఏర్పాటు చేసిన 22ఏ బాధితుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను విక్రయిస్తూ భావి తరాలకు కనీసం స్థలం కూడా లేకుండా చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. సామాన్య ప్రజల ఆస్తులనేమో 22ఏ నిషేధిత జాబితాలోకి నెడుతూ, ప్రభుత్వ భూములను మాత్రం ముఖ్యమంత్రి సోదరుల చేతుల్లోకి వెళ్లేలా చేస్తున్నారని విమర్శించారు. లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను పేదల వద్ద నుంచి లాక్కొని, కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఎప్పుడు 'హైడ్రా' వచ్చి ఇళ్లను కూలుస్తుందో, ఎప్పుడు 22ఏ పేరుతో తమ భూములను గుంజుకుంటారోనని ప్రజలు భయాందోళనలతో బతుకుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలను, ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22ఏ జాబితాలో - మిగతా3లో



## మల్లు భట్టివిక్రమార్కతో భేటీ.. అందుకే కలిశానన్న రాజగోపాల్ రెడ్డి

- భట్టి విక్రమార్కతో భేటీపై క్లారిటీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి
- నియోజకవర్గ అభివృద్ధి, నిధుల కోసమే కలిశానని వెల్లడి
- తనది స్వచ్ఛమైన కాంగ్రెస్ రక్తమని వ్యాఖ్య
- కొండా సురేఖ వివాదంపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టీకరణ

**హైదరాబాద్**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో జరిగిన భేటీపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. బుధవారం ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రిని కలిసిన ఆయన, కేవలం నియోజకవర్గ అభివృద్ధి, నిధుల కేటాయింపులపై చర్చించేందుకే ఈ భేటీ జరిగిందని వివరించారు.

# డిసెంబరులో నగర భేరి

- జీహెచ్ఎంసీ, వరంగల్ ఎన్నికలకు సర్కార్ కసరత్తు!
- తెలంగాణలో రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది.
- డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు ఇతర వాయిదా పడిన పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది
- జీహెచ్ఎంసీని హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్‌గా పునర్వ్యవస్థీకరించడం, 'సర్' ప్రక్రియ కారణంగా ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైంది
- అక్టోబర్ 19 తర్వాత షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది
- వాతావరణ పరిస్థితులు, పరిపాలన సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకోనున్నారు.




**హైదరాబాద్**

తెలంగాణలో రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. డిసెంబరు నెలలో హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లతో పాటు ఎన్నికలు వాయిదా పడిన ఇతర పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో పురపాలక శాఖ అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. అయితే అప్పటికి జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల పదవీకాలం పూర్తికాకపోవడంతో వాటికి ఎన్నికలు నిర్వహించలేదు. కొన్ని ప్రత్యేక కారణాలతో మందమర్రి, మణుగూరు, అచ్చంపేట, నకిరేకల్, కొత్తూరు, సిద్దిపేట మున్సిపాలిటీలకు కూడా ఎన్నికలు జరగలేదు. జీహెచ్ఎంసీ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగిసిన అనంతరం ప్రభుత్వం - మిగతా3లో



## గల్లంతైన మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారు

- బంగాళాఖాతంలో గల్లంతైన ఏపీ మత్స్యకారుల ఆచూకీ లభ్యం
- పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా ఉన్న ఏడుగురు జాలర్లు
- బోటులో సాంకేతిక లోపంతో తీరానికి కొట్టుకుపోయిన వైనం
- వారిని స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వ ఏర్పాట్లు

## స్థానిక ఎన్నికల్లో కూటమి శ్రేణులు సమన్వయంతో పని చేయాలి

- కూటమి ఎన్నికల్లో కూటమి ఐక్యంగా బరిలోకి దిగుతుందన్న పురందేశ్వరి
- 2024 ఫలితాలను స్థానిక ఎన్నికల్లో కూడా పునరావృతం చేయాలని పిలుపు
- కేంద్రం సహకారంతో అమరావతి, పోలవరం పనులు వేగవంతమయ్యాయని వ్యాఖ్య



బుధవారం 26 ఆగస్టు 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## రైతు జీవనాధారం కోసమే జలధార.

పెనుగొండ నియోజకవర్గంలో 43 చోట్ల మూడు కోట్లతో పనులు.

చెట్ల మొరం పల్లి వద్ద జరుగుతున్న....జలాధార పనులను పరిశీలించిన మంత్రి సవిత





**గోరంట్ల ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం.** పెనుకొండ నియోజకవర్గంలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు నీటి వనరులను సద్వినియోగం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలాధార కార్యక్రమం పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు.గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీలో జరుగుతున్న జలాధార పనులను బుధవారం మంత్రి సవిత పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జలాధార పనులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని, పెనుకొండ నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో 43 పనులు చేపట్టామని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం, చెరువులు, నీటి వనరులను అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు, ప్రజలకు ప్రయోజనం కల్పించడమే జలాధార కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జలాధార పనుల వల్ల భూగర్భ జలమట్టాలు పెరిగి సాగునీటి లభ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సవిత సూచించారు. జలాధార పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ గాజుల వేణుగోపాల్, డీలర్ చంద్రశేఖర్, కమ్మల వాండ్లపల్లి ప్రభాకర, పసుపులేటి శ్రీనివాసులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ ఇంజన్ సర్కార్‌తో....

# రెట్టింపు అభివృద్ధి..!!



**రెండేళ్ల పాలనలో... చెప్పినవి చేసాం చెప్పనవి చేసాం.**

**ఇచ్చిన హామీలు నెరవేర్చి కరపత్రాలు ముద్రించి... ఇంటింటికి వచ్చాము.**

**డోర్ టు డోర్ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగిన ... మంత్రి సవితమ్మ.**

**గోరంట్ల మండలం అటవీ ప్రాంత గ్రామం... చెట్ల మొరం పల్లె లో మంత్రి ప్రచారం.**

**పాల్గొన్న కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్.**



**గోరంట్ల ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం.**

గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీ చెట్లమొరం పల్లి గ్రామంలో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమం' కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు సవితమ్మ అలాగే పెనుకొండ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, మంజూరైన నిధులు, పూర్తయిన ప్రాజెక్టుల వివరాలను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశాము. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న , వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని, పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిన రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో రెట్టింపు అభివృద్ధి జరిగిందని మారుమూల గ్రామములో సైతం సమాంతర అభివృద్ధికి చేరువయ్యాయని ఈ రెండేళ్ల ఎన్నికల సమయంలో చెప్పినవి అనంతరం చెప్పనివి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, స్థానిక నేతలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణ, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, రంగప్ప,కమ్మలవాండ్ల పల్లి నాగేంద్ర, పసుపులేటి శ్రీనివాసులు, గాజుల వేణుగోపాల్, డీలర్ చంద్రశేఖర్, ప్రభాకర్, రోహిత్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, మందలపల్లి గంగాధర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగే నాయక్,అజంతుల్లా, గిరిధర్ గౌడ్, రుషభ దేవుడు, జయరాం, చుండూరు నరేంద్ర రాయల్, కమ్మవారిపల్లి వెంకటేష్, గంగంపల్లి రుద్ర ప్రకాష్, పసుపులేటి శ్రీనివాసులు, రెడ్డి చెరువు కట్ట కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మీపతి, కురుబ మహేంద్ర, సుభహన్, నబి రసూల్, వాటర్ ప్లాంట్ కలీం, జనసేన వెంకటేష్, స్థానిక నేతలు లక్ష్మీనారాయణ, ప్రసాద్, రాఘవ, రామకృష్ణ, వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పుట్టాక ఫస్ట్ టైం ....

# అడవి పల్లెకు అద్భుత రోడ్డు..!!

**వైసీపీ నాయకులకు మంత్రి సవిత స్ట్రాంగ్ వార్నింగ్.**

**5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా.**

**ఒక్క రోడ్డయినా వేశారా....అభివృద్ధిపైన చర్చకు రెడీ.**

**ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేసుకోండి.**

**ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు.**

**నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు.**

**ఏటా డీఎస్సీలు నిర్వహించబోతున్నాం.**

**పుట్టింది పెనుకొండలో ... పెరిగింది అక్కడే... పోయేది అక్కడే..**

**నేనేంటో పెనుకొండ వాసులకు తెలుసు.**

**ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటున్నాను : మంత్రి సవిత.**

**గోరంట్ల మండలంలో రూ.2.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.**







**గోరంట్ల ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం.**

'మా నాయకుడు రప్పా రప్పా అని నరకమని చెప్ప లేదు... కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదు... మాకు సభ్యత, సంస్కారం నేర్పారు...ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు... మీకు దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రండి... పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా... గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా...ల్యాణదుర్గమైనా... ధర్మవరమైనా... పులివెందులైనా... ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేయండి...అంతేగాని నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదు... మేం పక్కా మాస్... మా నోళ్లకు కంట్రోల్ ఉండదు... ఖబడ్దార్' 'నేను లోకల్... పుట్టింది ఇక్కడే ... పెరిగింది ఇక్కడే... పోయేది ఇక్కడే... నేనేంటో పెనుకొండ వాసులందరికీ తెలుసు... శత్రువు ఇంటికి వచ్చినా కాఫీ ఇచ్చి గౌరవమిస్తా... సొంత కార్యకర్తలపై, బంధువులపై తప్పుడు కేసులు పెట్టే నైజం నాది కాదు...' '5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా రాష్ట్రంలో ఎక్కడైనా రోడ్డు వేశారా... - మిగతా3లో






సీమ వార్త సాయంకాలం

బుధవారం
26 ఆగస్టు 2026

# పరమశివుని... ప్రాణ ప్రతిష్టలో పల్లె ప్రజలు





.....అంగరంగ వైభోవంగా శ్రీ పరమ శివుని విగ్రహా ప్రతిష్టాపన.

....పెద్ద ఎత్తున తరిలి వచ్చిన గ్రామస్థులు, బక్తాదులు.

....ప్రత్యేక పూజలు, హోమాలు, శివుని విగ్రహానికి కాశీ గంగా జలాల అభిషేకాలు.

**రొద్దం ఆగస్టు 26(సీమవార్త) సాయంకాలం.** మండలం లోని శేషాపురం గ్రామములో శ్రీ మహాగణపతి, శ్రీ సుబ్రహ్మణ్య సమేత శ్రీ పరమ శివుని విగ్రహ ప్రతిష్టాపన మహోచ్ఛవము బుధవారం అంగరంగ వైభోవంగా జరిగింది. ఈ ప్రతిష్టాపన కార్యక్రమం రెండు రోజుల నుండి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. స్వామీ వార్ల విగ్రహా ప్రతిష్టాపన, గోపూజ, కళాశారాధన, బలిహరణము, కూష్మాండచెదనము, కుంబాబీ షేకము, స్వామీ వార్లకు అభిషేకం, అలంకరణ, ఆస్థావధాన సేవ అనంతరం మహా మంగళహారతి తీర్ధ ప్రసాధాలు అందజేశారు. ఈ సందర్బంగా సోముశేఖర్ రెడ్డి, అరుణ్ రెడ్డి మాట్లాడుతూ కాశీ నుండి గంగాజలాలు తీసుకొచ్చాము అని ఆ గంగాజలల తోనే కలిశాలు తయారు చేసి పూజలు అనంతరము పంచముఖ ఆంజనేయ స్వామికి మరియు, శివునికి ప్రధక్షణాలు చేసి శివునికి అభిషేకము చేసాము అని తెలిపారు. స్వామీ దర్శనానికి బక్తాదులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరిలి రావడముతో అక్కడ భక్తధులతో క్రిక్కిరిసి పోయింది. ఇంకో విశేషం ఒకే చోట శ్రీ ఆదినారాయణ స్వామీ దేవాలయము, పంచముఖ ఆంజనేయ స్వామీ దేవాలయము, శివాలయము ఉండడము అలాగే అక్కడ ఒక



చల్లని వాతావరణము ఉండడము అందరిని ఆకట్టుకున్నది. మూడు దేవస్థానం లు పూజలు జరగడము ఇలా ప్రతి ఒక్కరికి మయమరిపించింది. చూడడానికి ఎంతో అందమైన వాతావరణము తో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో బక్తాదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పల్లె పుట్టాక ఫస్ట్ టైం .... అడవి పల్లె కు అద్భుత రోడ్డు..!!

-మొదటిపేజీ తరువాయి

జల్ జీవన్, జలధార అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారా..? చివరికి పులివెందులకు సాగునీరు ఇచ్చింది చంద్రబాబే... త్వరలో తాగునీరు కూడా ఇవ్వబోతున్నదీ చంద్రబాబే .అంటూ వైసీపీ నాయకులపై మంత్రి సవిత తీవ్రంగా విరుచుపడ్డారు. తనను గెలిపించిన పెనుకొండ నియోజక వర్గ వాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చినతరవాతే గ్రామాల్లో అడుగుపెడుతున్నానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అభివృద్ధి కేరాఫ్ అడ్రాస్ కూటమి ప్రభుత్వమని స్పష్టంచేశారు. అక్టోబర్ నుంచి నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. త్వరలో ఇళ్ల స్థలాలు కూడా అందజేయబోతున్నామని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించి, గొడ్డలి పార్టీకి గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర రూ.2.50 కోట్ల చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, గత ఎన్నికల్లో గోరంట్ల మండల వాసులు తనను అఖండ మెజార్టీ ఇచ్చారన్నారు. గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని ఆనాడే చెప్పానని, ఇపుడు మాట నిలబెట్టుకున్నానని అన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అన్ని గ్రామాల్లోనూ రహదారులు, సీసీ డ్రైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామన్నారు. ఇళ్ల స్థలాలు కూడా కేటాయించనున్నామని మంత్రి సవిత తెలిపారు.

**ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోతా..**

'నాది పెనుకొండే... ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే



పోయేది... నా గురించి పెనుకొండ నియోజక వర్గ వాసులందరికీ తెలుసు. నా ఇంటికొస్తే శత్రువుకైనా కాఫీ సాగునంపుతా... ఇదీ నా నైజం... నా కార్యకర్తలపై, బంధువులపై తప్పుడు కేసులు పెట్టడం నాకు చేతకాదు' అని మంత్రి సవిత అన్నారు. తమ నాయకుడు రప్పా రప్పా నరకమని, కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదని న్నారు. తమకు సభ్యత, సంస్కారం నేర్పారని, వైసీపీ నాయకులకు దమ్ముంటే అభివృద్ధిపైనా చర్చకు రావాలని, పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా, గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా, కల్యాణదుర్గమైనా, ధర్మవరమైనా, పులివెందులైనా, ఎక్కడైనా ప్లేస్, టైమ్ వారే డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదని, తాము పక్కా మాస్ అని, తమ నోళ్లకు కంట్రోల్ కూడా ఉండదు అని వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరించారు.

**ఏటా డీఎస్సీలు నిర్వహిస్తాం**

అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక్క రోడ్డూ కూడా నిర్మించలేదని మంత్రి సవిత మండిపడ్డారు. జలజీవన్ మిషన్ నిధులు కూడా వినియోగించలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఒక డీఎస్సీని కూడా జగన్ నిర్వహించలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. ఆ డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జగన్ కడుపు మంట తీర్చుకుంటున్నారన్నారు. ఇకపై ఏటా డీఎస్సీలు నిర్వహించి, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్లు కూడా జారీ చేసి ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపడతామని తెలిపారు. 2014-19లో పులివెందులకు సాగునీరు ఇచ్చిన సీఎం చంద్రబాబుదేనన్నారు. ఇపుడు పులివెందులకు తాడునీరు కూడా అందించబోతున్న ఘనత కూడా ఆయనేదనని మంత్రి సవిత తెలిపారు.

**'స్థానికం'లో కూటమికే పట్టంకట్టండి...**

గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండళ్లలోనే చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. గోరంట్ల మండలానికి సంబంధించి పలు ఎన్నికల హామీలు నెరవేర్చామని, మిగిలిన హామీలను స్థానిక ఎన్నికలు ముగియగానే చేపడతామని మాటిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రాస్ కూటమి అయితే, విధ్వంసానికి మారు పేరు వైసీపీ అని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని గోరంట్ల మండల వాసులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, స్థానిక నేతలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణ, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, రంగప్ప,కమ్మలవాండ్ల పల్లి నాగేంద్ర, పసుపులేటి శ్రీనివాసులు, గాజుల వేణుగోపాల్, డీలర్ చంద్రశేఖర్, ప్రభాకర్, రోహిత్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, మందలపల్లి గంగాధర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగే నాయక్,అజంతుల్లా, గిరిధర్ గౌడ్, రుషభ దేవుడు, జయరాం, చుండూరు నరేంద్ర రాయల్, కమ్మవారిపల్లి వెంకటేష్, గంగంపల్లి రుద్ర ప్రకాష్, పసుపులేటి శ్రీనివాసులు, రెడ్డి చెరువు కట్ట కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మీపతి, కురుబ మహేంద్ర, సుభహన్, నబి రసూల్, వాటర్ ప్లాంట్ కలీం, జనసేన వెంకటేష్, స్థానిక నేతలు లక్ష్మీనారాయణ, ప్రసాద్, రాఘవ, రామకృష్ణ, వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు పై ఇక.... రై రై ప్రయాణం..!!

**.....గోరంట్ల--హిందూపురం జాతీయ రహదారి పనులను వేగవంతం చేసిన మంత్రి సవిత**

**.....పూర్తయిన రహదారి పనులను ప్రారంభించిన మంత్రి సవిత.**

**.... బైపాస్ ఏర్పాటుతో రవాణా వేగవంతం... గోరంట ప్రజల భద్రత పటిష్టం.**




**గోరంట్ల ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం నుంచి హిందూపురం వరకు సుమారు 30 కిలోమీటర్ల మేర రూ.500 కోట్ల వ్యయంతో చేపడుతున్న జాతీయ రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో గోరంట్ల పట్టణంలోకి భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న విషయాన్ని స్థానికులు మంత్రి సవిత దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి సవిత జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో పూర్తయిన రహదారి పనులను మంత్రి సవిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. జాతీయ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే గోరంట్ల, హిందూపురం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పచ్చని పంట పై పగ... నేల కూలిన వక్క

**....పంటకు వచ్చిన....వక్క చెట్లను నరికివేసిన దుండగులు.**





**పావగడ ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం.** తాలూకాలోని వై.ఎన్. హోసకోటె గ్రామానికి చెందిన రైతు హెచ్.పి. కృష్ణప్పకు చెందిన పొలంలో పంటకు వచ్చిన 63కి పైగా వక్క చెట్లను దుండగులు మంగళవారం రాత్రి నరికివేసిన ఘటన జరిగింది. వై.ఎన్. హోసకోటె హోబళి జోడి అచ్చుమ్మనహల్లి సర్వే నం 8/1 పరిధిలోని మేగళపాళ్య గ్రామం పక్కన ఉన్న ఆంజనేయ దేవాలయం వెనుక ఉన్న తన పొలంలో రైతు కృష్ణప్ప సుమారు రెండున్నర వేల వక్క మొక్కలను నాటారు. వాటిలో 63కి పైగా మొక్కలను గుర్తుతెలియని దుండగులు మచ్చుతో నరికి వేశారు. అంతేకాకుండా నీటి సరఫరా పైప్‌లైన్ మరియు మందు కొట్టే స్ప్రేయర్లను కూడా ధ్వంసం చేశారు. గత వారం నేను బోరుబావి మరమ్మత్తు కోసం మోటారు పైకి తీశాను. అది గమనించిన దుండగులు బోరుబావిలో రాళ్లు వేశారు. ఇదంతా చూస్తుంటే ఉద్దేశపూర్వకంగానే నన్ను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనివల్ల నాకు సుమారు లక్షన్నర రూపాయల నష్టం వాటిల్లింది. మూడేళ్లుగా ఎరువులు వేసి సొంత బిడ్డల్లా పెంచుకున్నాను. నేను ఆర్థికంగా ఎదగకూడదు, అభివృద్ధి చెందకూడదనే దురుద్దేశంతోనే ఈ హీనమైన చర్యకు పాల్పడ్డారు. ఇలాంటి సంఘవిద్రోహ చర్యల వల్ల మాలాంటి చిన్న రైతులు బతకడం కష్టం. రాత్రిపూట ఒంటరిగా తిరిగే నా ప్రాణానికే ప్రమాదం తలపెట్టవచ్చు" అని రైతు కృష్ణప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సూక్ష్మంగా విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతు వై.ఎన్. హోసకోటె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఏపీఎస్ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఏకగ్రీవ ఎంపిక






**కదిరి, ఆగస్టు 26 సీమ వార్త.** ఏపీఎస్ఆర్టీసీ కదిరి డిపో బిసి ఉద్యోగుల సంఘం ఎంపిక బుధవారం ఏకగ్రీవంగా జరిగింది. కదిరి ఏపీ ఎన్జీవో సమావేశ భవనం నందు కమిటీ ఎంపికను కదిరి బీసీ ఉద్యోగులు నిర్వహించారు. కదిరి డిపో బీసీ ఉద్యోగుల కమిటీ అధ్యక్షులుగా పి శంకరప్ప ( కండక్టర్) కార్యదర్శిగా పి సురేందర్ ( కండక్టర్) కోశాధికారిగా కే హరికుమార్ ( కండక్టర్) వర్కింగ్ ప్రెసిడెంట్ గా డిఎల్ నారాయణ (డ్రైవర్) ముఖ్య సలహాదారులుగా జి రామకృష్ణ (కండక్టర్ ) ఎస్ వెంకటప్ప( ఎం సి ) ప్రచార కార్యదర్శిగా అనిల్ సింహ ( డ్రైవర్) ఉపాధ్యక్షులుగా కె జయశ్రీ ( కండక్టర్), ఈ పురుషోత్తం ( అసిస్టెంట్ మెకానిక్) డివి రమణ ( డ్రైవర్), ఎస్వి రత్నం ( కండక్టర్), సంయుక్త కార్య దర్సులుగా ఎస్ కన్యాకుమారి (కండక్టర్), సి రహమతుల్లా ( డ్రైవర్), మల్లికార్జున (మెకానిక్), సుహానా బేగం ( కండక్టర్), డీజే మోహన్ ( డ్రైవర్), సహాయ కార్యదర్శిగా టి రాజ్ కుమార్ (కండక్టర్ ), పి శివయ్య (కండక్టర్), రామ్మోహన్ (మెకానిక్), ఏఎస్ వాసులు ( డ్రైవర్), ఏఎన్ అహ్మద్( డ్రైవర్ ), కార్యనిర్వాహక కార్యదర్శులు : ఈఎన్ఎస్ రావు (డ్రైవర్ ), జి సురేష్ (కండక్టర్ ), జి రమాదేవి (కండక్టర్ ), బి లక్ష్మీ దేవమ్మ ( కండక్టర్), జీవి రమణ( డ్రైవర్ ) తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిక సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారుడు జి రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు జీవి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు, టి ఎన్ యు ఎస్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాయుడు,బహుజన పార్టీ అధ్యక్షులు హంపాపతి గోవిందు, ఉద్యోగుల సంఘం నాయకులు కే కృష్ణయ్య, తనకల్లు శంకర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. బీసీ ఉద్యోగుల ఐక్యత ఎంతో అవసరమన్నారు. సమావేశానికి కదిరి డిపో బీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## వాల్మీకులకు ఏంటి ఈ రెండు రిజర్వేషన్లు.

**అసెంబ్లీలో చర్చించండి అంటూ... మంత్రి సవితమ్మకు వినతి.**

**వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం.**



**గోరంట్ల ఆగస్టు 26 సీమ వార్త.** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ , చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ కి, ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి సమాజానికి రెండు రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని 5 జిల్లాల్లో ఎస్టి మరియు 8 జిల్లాల్లో బీసీ రిజర్వేషన్లు ఉన్నాయి. ఒకే రాష్ట్రంలో ఒకే కులానికి రెండు రకాల రిజర్వేషన్లు కొనసాగుతున్న ఏకైక ప్రాంతం ఆంధ్రప్రదేశ్ మాత్రమే. అధికారిక రికార్డుల ప్రకారం, 1871 నుండి 1956 వరకు వాల్మీకి సమాజం ాా రిజర్వేషన్ పరిధిలో ఉండేది. అయితే 1956 తరువాత వాల్మీకి సమాజాన్ని రెండు రిజర్వేషన్లుగా విభజించారు. దీని వల్ల వాల్మీకి సమాజానికి తీవ్ర నష్టం జరిగింది. దాదాపు 70 సంవత్సరాలుగా వాల్మీకి సమాజం విద్య, ఉపాధి, ఆర్థిక పరిస్థితి మరియు రాజకీయ రంగాలతో సహా అన్ని రంగాల్లో నష్టాలను ఎదుర్కొంటోంది. అందువల్ల వాల్మీకి సమాజం ప్రస్తుతం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. దేశవ్యాప్తంగా వాల్మీకి సమాజం ాజ మరియు ఎస్టి రిజర్వేషన్ల పరిధిలో ఉంది. కాబట్టి మా వాల్మీకి సమాజంపై దయ చూపించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ,మరియు విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మా రిజర్వేషన్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. మా వాల్మీకి రిజర్వేషన్‌కు సంబంధించిన అంశం పార్లమెంటులో కూడా ప్రస్తావించబడింది.. కావున మాకు ఎస్టి రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపాల్, సింగల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, సిక్స్ మాన్ కమిటీ సభ్యులు జయరాం, డీలర్ రమేష్, డీలర్ మళ్ళీ, టవల్ నరసింహులు, చెట్ల మొరంపల్లి రంగప్ప, జనసేన జిల్లా నాయకులు వెంకటేష్, రఘు, వెంకటేష్, తదితర వాల్మీకి నాయకులు పాల్గొన్నారు

సీమ వార్త సాయంకాలం
బుధవారం
26 ఆగస్టు 2026

## ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి సుడిగాలి పర్యటన

**అభివృద్ధి పనులకు భూమిపూజ.. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**






తాడిపత్రి, ఆగస్టు 26 సీమవార్త సాయంత్రం: తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి మంగళవారం తాడిపత్రి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఆలయాలకు భూమి పూజ: తాడిపత్రి రూరల్ పరిధిలోని ఆర్డీటీ కాలనీ నందు నూతనంగా నిర్మించనున్న ఉమామహేశ్వర మరియు కోదండరామాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయాలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు: మిలాద్–ఉన్–నబీ పండుగ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని సిద్ధిభాష దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదర సోదరీమణులు ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే: అనంతరం తాడిపత్రి పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయం, తాడిపత్రి మండలంలోని ఓబులేసు కోనలోని లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో, పెద్దపప్పూరు మండలం కుమ్మెత్త గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నోటు బుక్స్, పెన్నులు, సామాగ్రి పంపిణీ

**....ఏకల్ పాఠశాల ఆచార్యులకు, మాతజీ లకు అందజేత..**



**నల్లచెరువు ఆగస్టు 26 సీమవార్త సాయంత్రం.** నల్లచెరువు మండల పరిధిలోని యోగివేమన ఆలయములో ఏకల్ పాఠశాల ఆచార్యులకు, మాతజీలకు ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాగ్రి పంపిణి చేయడం జరిగింది. ప్రతి నెల మాసిక బైటెక్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ కార్యక్ర మా నికి ముఖ్య అతిథిగా అంచల్ సమితి ఉపాధ్యక్షులు శివరాం ప్రసాద్,అంచల్ అభియాన్ ప్రముఖ్ ప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామములో ఏకల్ పాఠశాలలు సక్రమముగా నిర్వహించి ప్రతి విద్యార్థికి హిందుత్వం యొక్క విలువలు అలవాటు చేయాలన్నారు, చదువుతో పాటు సంస్కారం నేర్పించి నేడు కనుమరుగు అవుతున్న సనాతన ధర్మలను కాపాడవసిన బాధ్యత ఆచార్యులు, మాతాజీలు పైన ఉందన్నారు. విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు నేర్పి వారిని బావితరాల వాదరిదిగ నిలపాలన్నారు. ప్రతి గ్రామములో కమిటీలు ఏర్పాటు చేసి హిందుత్వ బావజాలను గ్రామ స్థాయిలో విస్తరింప జేయాలన్నారు.ఎవరైతే పాఠశాలకు వెళ్లారో, వల్ల వద్దకే వెళ్లి విద్యను నేర్పించాలని స్వామి వివేకానంద స్ఫూర్తితో ఈ పాఠశాలలు నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఆచార్యుడు,మాతాజీలు అందురు మంచి పట్టుదలతో పాఠశాల నిర్వహించాలన్నారు. పేద విద్యార్థుల కోసం నోటు బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, చాక్ పీసులు బాక్స్ పంపిణి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో అంచల్ సమితి ఉపాధ్యక్షుడు శివరాం ప్రసాద్, అంచల్ అభియాన్ ప్రముఖ్ ప్రసాద్, సంచ్ ప్రముఖ్ రామాంజులు,సంచ్ సాధక్ నాగరాజమ్మ, ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్ల టెట్ రద్దు, మినహాయింపుపై ఆందోళన.

**జిల్లా కలెక్టరేట్ వద్ద ...ఏపీటీఎఫ్ నిరసన.**




**పుట్టపర్తి ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం.** ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేస్తూ ,విడుదల చేసిన నోటిఫికేషన్ లో మినహాయింపులు డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ 1938 ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఈ అంశంపై అనేక మార్లు ప్రభుత్వానికి ఏపీటీఎఫ్ పక్షాన ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ఇన్ సర్వీస్ టీచర్లకుఎటువంటి మినహాయింపులు లేకుండా, సంఘాలతో చర్చించకుండా ఏకపక్ష ధరణిలో నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని ఖండించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు అయిన టెట్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించవలసిందిగా కోరుతూ. విడుదల చేసిన నోటిఫికేషన్ ను సవరణలు చేస్తూ ఉపాధ్యాయులందరికీ అర్హత మార్కులుగా 40 శాతానికి తగ్గిస్తూ, సబ్జెక్టు బోధన ప్రామాణికంగా ప్రశ్నాపత్రాలు రూపొందించడం, ఆన్లైన్ విధానంలో కాకుండా ఆఫ్లైన్లో పరీక్షలు నిర్వహించడం వంటి మార్పులతో రీ నోటిఫికేషన్ ఇవ్వాలని. నిన్నటి రోజు జరిగిన తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేస్తూ అసెంబ్లీతీర్మానం చేసి కేంద్రానికి నివేదించింది. మరి ఆ సందర్భంగా తమిళనాడు అసెంబ్లీ లో ప్రస్తావించిన ఆదర్శవంతమైన క్రింది మాటలను గుర్తు చేస్తూ బి"చట్టం ఉందని సమస్యను వదిలేయడం కాదు... చట్టం వల్ల సమస్య వస్తే, ప్రజల గొంతును వినిపించి, రాజ్యాంగబద్ధమైన మార్గంలో చట్టాన్ని మార్చే ప్రయత్నం చేయడమే నిజమైన ప్రజాస్వామ్యం." వీటిని ఆదర్శంగా తీసుకుని టెట్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు: కాలువ సురేంద్ర. జిల్లా ప్రధాన కార్యదర్శి:కోడూరు దివాకర్ రాష్ట్ర కార్యదర్శి: గాజుల నాగరాజు జిల్లా గౌరవ అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ ,జిల్లా అదనపు కార్యదర్శి: శ్రీరామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు :పక్కిరప్ప వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన పావగడ శాసనసభ్యుడు.



**పావగడ ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం.** పావగడ తాలూకా పిఎల్డి బ్యాంక్ అధ్యక్షులు శేషగిరి గారి సోదరులు నటరాజ్ కె.ఎన్ గారు కడమలకుంటె గ్రామంలో నిర్మించిన నూతన గృహ గృహప్రవేశ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు హెచ్.వి. వెంకటేష్ గారు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుముల్ డైరెక్టర్ చన్నమల్లప్ప, కాంట్రాక్టర్ ఆర్.ఎ. హనుమంతరాయప్ప, నారాయణప్ప, అనిల్ హండే, సూర్యమిత్ర పత్రిక సంపాదకులు శ్రీరాములు, కె.ఎ. నాగభూషణ్, నారాయణప్ప తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మీలాద్ వేడుకల్లో పాల్గొన్న కొనుదుల రమేష్ రెడ్డి



**తాడిపత్రి, ఆగస్టు 26సీమ వార్త సాయంత్రం :** ఈద్ మీలాద్–ఉన్–నబీ పండుగ సందర్భంగా తాడిపత్రి పట్టణంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీటీ కాలనీలో ముస్లిం సోదరులు రమేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి మార్గాన్ని అందరూ అనుసరించాలని, ఈ పండుగ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం రమేష్ రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వయంగా భోజనం వడ్డించారు.

## శ్రద్ధాభక్తులతో ఈద్ మిలాద్ వేడుక.





**పావగడ ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం.** పావగడ : ప్రవక్త మహమ్మద్ పైగంబర్ వారి 1501వ జయంతి సందర్భంగా ముస్లిం బాంధవులు బుధవారం ఈద్ మిలాద్ పండుగను శ్రద్ధాభక్తులతో జరుపుకున్నారు. ఈద్ మిలాద్ సందర్భంగా ముస్లింల పవిత్ర కేంద్రాలైన మక్కా, మదీనా నమూనాలతో అలంకరించిన వాహనాలతో ఆస్థాన్–ఎ–ఆజం నుండి జామియా మసీదు వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుండి రొప్పం గ్రామం మీదుగా కనుమాన్ చెరువు వరకు ఊరేగింపు కొనసాగింది. ఆస్థాన్–ఎ–ఆజం సిరా రోడ్డులోని నౌ జవాన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఊరేగింపులో యువకులు ఆకుపచ్చ జెండాలు చేతబట్టి, ప్రవక్త మహమ్మద్ వారి సందేశాలున్న ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నినాదాలు చేయడం ఆకర్షణీయంగా నిలిచింది. మున్సిపల్ మాజీ సభ్యుడు ఇమ్రాన్ మాట్లాడుతూ, ప్రవక్త మహమ్మద్ జగత్తుకు శాంతి సందేశాన్ని అందించారని, ఆయన బోధనలను స్మరించుకుంటూ ప్రతి ఏటా ఈ జయంతి వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. మానవత్వానికి విలువ ఇవ్వాలని, అందరూ కలిసిమెలిసి ఉండాలనే సందేశాన్ని ఆయన ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షుడు యూనస్, హిదాయత్, షాకిర్, ముబాషీర్, రఫీక్, నవీద్, ముజామిల్, కలీమ్, ఖలీల్, ముబారక్, సద్దాం బాబా, అమ్జాద్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గొడ్డుమర్రి వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడు



**యాడికి అగష్టు 26 సీమ వార్త సాయంకాలం** యాడికి పట్టణానికి చెందిన ఎంపీటీసీ గొడ్డుమర్రి రామ్మోహన్ గారి సోదరి వివాహ వేడుకకు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు, ఎంపీపీ ఉమాదేవి, ఎంపీటీసీ వెంకట నాయుడు, బొంబాయి ఉపేంద్ర నాయుడు,వైసీపీ నాయకులు, అనంతపురం పట్టణంలోని ఎల్. ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పెళ్లి వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే.

.... పరిమితి మించి ప్యాసింజర్లను వేస్తే కఠిన చర్యలు.
.... డి. హీరేహల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి హిరేహాల్ ఆగస్టు 27 సీమ వార్త. సాయంత్రం.** కర్ణాటక రాష్ట్రం బొమ్మదేవరపల్లి గ్రామానికి చెందిన బసవరాజు అనే వ్యక్తి ఈనెల 26 న డి హీరేహల్ గ్రామం నుండి జాజరకల్ గ్రామానికి విద్యార్థులను వేలాడుతూ తీసుకొని పోతున్న ఆటోను గుర్తించి సిజ్ చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆటో డ్రైవర్ స్కూల్ విద్యార్థులను ప్రమాదకర పరిస్థితిలోఆటోలో తీసుకొనిపోవడం మరియు ప్యాసింజర్ ఆటో పైన లగేజీ వేసుకొని తరలించడం కూడా నేరమని తెలిపి, కేసు నమోదు చేసి ఆటో ను సీజ్ చేసి కోర్టు కు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు ప్రజలు ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవాలని, ప్యాసింజర్ ఆటో లో వాహనం పరిమితి ఎంత ఉంటే అంత మందిని మాత్రమే వాహనం లో తరలించాలని,లగేజీ వాహనం లో లగేజీ మాత్రమే తరలించాలని,లగేజీ వాహనం లో ప్యాసింజర్ లను తరలించరాదని తెలిపారు అలాగే ప్రతి వాహనానికి కచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వాహనం నడుపు వ్యక్తి కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని హెచ్చరించారు. నిబంధనలు అన్ని పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రతగా వాహనాలు నడపాలని ప్రజలను కోరారు.

## ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తండ్రి మృతి పట్ల సంతాపం



**మడకశిర ఆగస్టు 26 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని నీలకంఠాపురం లో వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి తండ్రి జయరామప్ప పార్థివదేహానికి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు . బుధవారం వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి తండ్రి జయరామప్ప 78 అనారోగ్యం కారణంగా పరమపదించారు.వారి ఆకస్మిక మరణం వారి కుటుంబానికి బంధుమిత్రులకు తీరని లోటు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు స్వయంగా పాల్గొని మృతుని పార్థివదేహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. సంతాపం తెలిపిన నాయకులు మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నరసింహ, జిల్లా యువజన విభాగ కార్యదర్శి లక్ష్మీనారాయణ, మడకశిర పట్టణ యువజన విభాగ అధ్యక్షుడు ఎస్. బాబు, బులసముద్రం ఓబులేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరవడం జరిగింది.

## పోలింగ్ స్టేషన్ను తనిఖీ చేసిన తహసిల్దార్



మడకశిర ఆగస్టు 26 సీమ వార్త సాయంకాలం మండల పరిధిలోని గోవిందాపురం గొల్ల హెట్టి పోలీస్ స్టేషన్ 253ను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గతంలో ఓటర్ లిస్టులో తమకు అప్లికేషన్లు నమోదు చేయడం జరిగిందని దానిపైన తనిఖీ చేయడం జరిగిందని తహసిల్దార్ పూజారి ముకుంద తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీ చేసిన అన్ని దరఖాస్తులను పరిశీలించి వారికి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది రామకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అంగన్వాడి కార్యకర్తలు అప్లికేషన్ తీసుకున్నవారు హాజరు కావడం జరిగింది.

## రాజకీయంగా ప్రత్యర్థులైనా.. పండుగ వేళ ఒక్కటైన నేతలు

**తాడిపత్రిలో ఆకట్టుకున్న ఎమ్మెల్యే అష్మిత్, ఫయాజ్ బాషా కలయిక**



**తాడిపత్రి, ఆగస్టు 26 సీమ వార్త సాయంత్రం:** తాడిపత్రి పట్టణంలో మీలాద్–ఉన్–నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలో ముస్లిం సోదరులు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్ బాషా పాల్గొన్నారు. ఒకే వేదికపై కలుసుకున్న ఇరువురు నేతలు చేయి చేయి కలిపి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజకీయంగా ప్రత్యర్థులైనా పండుగ వేళ ఒక్కటవ్వడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రవక్త మహమ్మద్ బోధనలు శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, తాడిపత్రిలో అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉంటారని, ఇలాంటి పండుగలు ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఫయాజ్ బాషా మాట్లాడుతూ... ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి మార్గాన్ని అందరూ అనుసరించాలని, ఈ పవిత్రమైన రోజున అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోరుకుంటున్నానని తెలిపారు. తాడిపత్రి పట్టణంలో హిందూ, ముస్లిం సోదరులు అన్నదమ్ముల్లా కలిసి ఉంటారని, ఈ ఐక్యత ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881